
# తొమ్మిది అత్యవసరమైన స్వాతంత్ర్యాలు

## క్రీస్తు కొరకు విస్తృతమైన ఉద్యమం నిర్మించబడాలంటే సంఘాలు మతాచారాల నుండి విడుదల పొంది ఈ స్వాతంత్ర్యాలను అనుభవించాలి

తమ సంఘాలు మరియు సహవాసాలు ఫలించి అభివృద్ధి పొందాలని కోరుకొనే వారికి ఒక సదస్సును నిర్వహించి ఈ తొమ్మిది స్వాతంత్ర్యాలను వారికి బోధించడానికి ఈ అధ్యయనాన్ని మీరు ఉపయోగించవచ్చు.

మీలో ఒకరు ఈ తొమ్మిది ఉద్దేశాలను వివరిస్తుండగా మరొకరు “మిస్టర్ ట్రెడిషన్” లేదా “శ్రీ సంప్రదాయం” పాత్ర ధరించాలి. పెద్ద అక్షరాలతో “శ్రీ సంప్రదాయం” అని వ్రాసి ఉన్న టోపీని ధరించిగానీ లేదా ఒక అట్టముక్క మీద వ్రాసి దానిని పట్టుకొనిగానీ నటించవచ్చు. మీరు చెప్పే ప్రతి ముఖ్యాంశాన్ని వ్యతిరేకించడమే శ్రీ సంప్రదాయం పని. అతడు లేవనెత్తే అనుమానాలకు అందరూ వినేటట్టుగా మీరు జవాబివ్వవచ్చు. సభ్యులనే జవాబువ్వమని కోరితే మరీ మంచిది. శ్రీ సంప్రదాయాన్ని సదస్సుకు పరిచయం చేస్తూ మీరిలా చెప్పవచ్చు శ్రీ సంప్రదాయం వంటివారు మీ సంఘంలో కూడ ఉండవచ్చు అటువంటి వారు ఎక్కడైనా ఉంటారు. ఒకవేళ అది మీరే కావచ్చు.



**1. దేవుడు అవకాశమిచ్చిన వెంటనే క్రొత్త సంఘాలు స్థాపించడానికి సంఘాలకు స్వాతంత్ర్యం. బోధనలు :**

- ఈ స్వాతంత్ర్యాన్ని అనుభవించి అమలుచేసిన వ్యక్తులలో బర్నబా మరియు ఎఫఫ్రా ఉన్నారు.
- అపొస్తలులు వెళ్ళిన ప్రతిచోటా క్రొత్త సంఘాలు స్థాపించబడ్డాయి మరియు అభివృద్ధి చెందాయి.
- ఆ క్రొత్త సంఘాలకు అవసరమైన భవనాలు మరియు జీతాలు లేకుండానే అవి పనిచేసేలా అపొస్తలులు చూశారు.

**శ్రీ సంప్రదాయం ఇలా వాదిస్తాడు :** మా సంఘ నియమావళి ఏం చెప్తుందంటే, ఒక సంఘం మరొక సంఘాన్ని స్థాపించాలంటే ముందుగానే ప్రాంతీయ కార్యాలయానికి అనుమతి కొరకు దరఖాస్తు చేయాలి. సంఘం స్థాపించబడి కనీసం కొన్ని సంవత్సరాలు పూర్తికావాలి. నిర్ణీత సంఖ్యలో సభ్యులుండాలి ఒక నిర్ణీత స్థాయిలో (బడ్జెట్) ఆదాయం ఉండాలి.

**2. మానవులేర్పరచిన మతాచారాలు మరియు నియమాలన్నింటికన్నా ముందుగా, ప్రధానంగా క్రీస్తు ఆజ్ఞలకు మరియు ఆయన అపొస్తలులు బోధించిన నియమాలకు లోబడే స్వాతంత్ర్యం : బోధనలు**

- పేతురు మరియు ఇతర అపొస్తలులు ప్రారంభం నుండే క్రీస్తుకు లోబడాలని మొట్టమొదటి నూతన నిబంధన సంఘానికి అపొ.కా.2వ అధ్యాయంలో బోధించారు.
- యేసు ఎన్నో విషయాలను ఆజ్ఞాపించాడు. వాటన్నింటిని మనం ఏడు ప్రధాన నియమాలుగా సంక్షిప్తపర్చవచ్చు. అ॥కా॥ 2వ అధ్యాయంలో నూతనంగా విశ్వసించిన 3,000 మంది ఈ ఆజ్ఞలకు లోబడడం మనం చూస్తాము. వారు పశ్చాత్తాపడ్డారు. పరిశుద్ధాత్మను పొందారు. బాప్తీస్మం ద్వారా తమ విశ్వాసాన్ని ధృవపర్చుకొన్నారు. ప్రభురాత్రి భోజనంలో పాలుపొందారు. ఒకరినొకరు ప్రేమించుకొన్నారు. (ఇది వారి సహవాసంలో స్పష్టంగా కనపడింది) ప్రార్థించారు. దాతృత్వం కలిగి ఇచ్చారు మరియు శిష్యులను తయారుచేసారు.

**మిష్టర్ సంప్రదాయం ఇలా అంటారు :** నేనే విధానాలనైతే ఒప్పుకొంటానో వాటినే అందరూ పాటించాలి. ఒకరి అభిప్రాయాలను మరొకరు ఒప్పుకోవడం వల్ల ఐక్యత వర్థిల్లుతుంది.

**3. ఇంకా మారుమనస్సు పొందని వారి గృహాలను, నూతనంగా విశ్వాసంలోకి వచ్చినవారి గృహాలను దర్శించడానికి, సువార్తను ప్రకటించి, శిష్యులను తయారుచేసి, వారివారి సంస్కృతి సంప్రదాయాలలో దేవున్ని ఆరాధించడానికి స్వాతంత్ర్యం బోధనలు :**

- బైబిల్‌లోని ఉదాహరణలు : కొర్నేలుతో పేతురు మరియు యేసు డెబ్బది మందిని సువార్త ప్రకటించడానికి పంపుట.
- ఎవరు మారుమనస్సుపొంది విశ్వాసముంచినా వెంటనే తమ కుటుంబాల వద్దకు స్నేహితుల వద్దకు వెళ్ళారు. ఉదా: లేవీ, కొర్నేలు, లిడియా, ఫిలిప్పులోని జైలు అధికారి మరియు క్రిస్పస్.
- వారు నూతన విశ్వాసులను తమ స్వంతవారితో ప్రేమగల సహవాసంలో ఉంచారు మరియు సమాజంలో సాధ్యమైనంత వరకు సత్సంబంధాలు నెలకొల్పుకొన్నారు.

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** నూతన విశ్వాసులను వెంటనే తమ స్నేహితుల, బంధువుల మరియు వారి సంస్కృతి సంప్రదాయాల చెడు ప్రభావం నుండి దూరం చేయాలి.

**4. నూతన విశ్వాసులకు ఆలస్యం చేయకుండా వెంటనే బాప్తీస్మమిచ్చి ఎక్కడ సమావేశమైనా ప్రభువు బల్లలో పాలుపొందే స్వాతంత్ర్యం : బోధనలు**

- యేసు ప్రభువు మరియు అ॥కా॥ 2:38–47లోని యెరుషలేం సంఘం మనకు బైబిల్ ఉదాహరణలుగా నిలుస్తారు.

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనం కేవలం అభిషేకం పొందినవారే జరిపించాలి. బాప్తీస్మము తీసుకొనేవారు మొదట నీటి మీద నడవాలి.

**5. తమకు పరిశుద్ధాత్ముడు అనుగ్రహించిన అన్ని వరాలను ఉపయోగించుకొంటూ సన్నిహితమైన ప్రేమగల సంఘాలుగాను, సహవాసాలుగాను ఉండి క్రీస్తు శరీరంలో వివిధ అవయవాలుగా ఒకరి కొకరు పరిచర్యచేసుకొనే స్వాతంత్ర్యం. (1 కొరింథి 14:24–26) బోధనలు :**

- కొరింథీయులు బైబిల్ ఉదాహరణగా నిలుస్తారు.
- నూతన విశ్వాసులందరికీ పరిశుద్ధాత్ముడు కొన్ని ఆత్మవరాలను ఇస్తాడు. వాటి మూలంగా ఒకరికొకరు పరిచర్య చేసుకోవాలని ఆయన ఆశిస్తాడు.
- సంఘాన్ని నిర్మించడానికి అవసరమైన అన్ని ఆత్మవరాలు ఒకే కాపరిలో గాని లేదా ఒకే నాయకునిలో గానీ లేదా ఒకే పరిచారకునిలో గానీ ఉండవు.

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** అన్ని విషయాలు క్రమంగానూ చక్కగానూ చేయాలి. క్రమంగా అంటే, నేనేదైతే చెప్తానో అదే క్రమం అన్న మాట. సభలలో కేవలం విద్యాధికులైన మతాచార్యులు మాత్రమే ప్రసంగించాలి.

**6. నూతన నిబంధనలో నిర్దేశించిన నాయకత్వ లక్షణాలు గల వారికి వేతనంతో గానీ వేతనం లేకుండా గానీ సంఘ నాయకత్వ బాధ్యతలు అప్పగించే స్వాతంత్ర్యం : బోధనలు**

- పౌలు మరియు తీతు బైబిల్‌లోని ఉదాహరణలు
- వాక్యాధారం కాని మరికొన్ని అర్హతలు, వేదాంత విద్య ఆర్థిక స్థిరత్వం, సమాజంలో మంచి స్థాయి, వేరువేరు రకాల మనుష్యులను గూర్చిన పరిజ్ఞానం మరియు మంచి భాషా పరిజ్ఞానం. మీ సంస్కృతిలో ఇంకా ఏవైన విషయాలను అర్హతలుగా భావిస్తారా?

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** మా సంఘ నియమావళి ప్రకారం బోధకులు తప్పక అభిషేకం పొంది ఉండాలి. వారి కుండ వల్సిన కనీస అర్హతల జాబితాలో సుమారుగా 750 విషయాలున్నాయి. వారికి నిర్ణీత విద్యార్హతలుండాలి మరియు వాటికి తగిన వేతనం కూడ ఉండాలి.

**7. ప్రతి సహవాసంలోని సభ్యుల సంఖ్య మరియు ఆ నాయకుని పరిణితిని బట్టి దేవుని వాక్యం బోధించడానికి మరియు నేర్పించడానికి క్రొత్త నిబంధనలోని పద్ధతులు అన్వయించే స్వాతంత్ర్యం. బోధనలు.**

- క్రొత్త నిబంధనలో ఒకరి పట్ల ఒకరు పాటించవల్సిన నియమాలు మరియు యేసు మాట్లాడిన విధానం మనకు బైబిల్ ఉదాహరణలు.

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** ఈ కాలం కొరకు వాగ్ధాటిగల బోధనా పద్ధతిని దేవుడు ఉద్దేశించాడు. “పుల్‌పిట్” పై నుండి ప్రసంగించాలంటే అత్యుత్తమ వాగ్ధాటి, శ్రేష్ఠమైన బోధనాపటిమ గలవారు మాత్రమే పనికొస్తారు.

**8. నూతన సంఘాల మరియు నాయకుల అత్యవసర అవసరతలకు స్పదించి తదనుగుణంగా పనిచేయగల కాపరులకు తర్ఫీతునిచ్చే వారికి స్వాతంత్ర్యం :**

- దీని కొరకు ఒక శిక్షణా ప్రణాళిక అవసరం. దానిలో వివిధ అంశాలున్నట్లైతే నూతన సంఘాల ప్రస్తుతావసరాలను బట్టి వారికవసరమైన బోధనాంశాలను మరియు అభ్యాస కార్యక్రమాలను నూతన నాయకులు లేదా శిక్షకులు వాటిలో నుండి ఎన్నుకొంటారు.
- ఆనాటి కాల పరిస్థితులను బట్టి ఆ ప్రజల అవసరాలనుబట్టి క్రీస్తు బోధించాడు. క్రేతులోని నూతన సంఘంలో లోపించిన వాటిని దృష్టిలో ఉంచుకొని బోధించవల్సిందిగా పౌలు తీతుతో చెప్పాడు.
- నూతన సంఘాలలో ఒక్కొక్కరి అవసరతలు ఒక్కో విధంగా ఉంటాయి. (వివిధ సంఘాలకు వివిధ అవసరతలుంటాయి)

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** “నా శిక్షణా ప్రణాళికలో ప్రమాణ స్థాయిలో పాఠాలుంటాయి. ప్రతి విద్యార్థి అవే పాఠాలు నేర్చుకొంటాడు. ఒకే పాఠంతో మొదలుపెట్టి ఒకే పద్ధతిలో తర్ఫీతు పొందుతాడు. వారు నేర్చుకొనేదంతా భవిష్యత్తులో ఉపయోగపడుతుంది”.

**9. పౌలు తీతుకు ఉపదేశించినట్లుగా నూతన సంఘాలను మరియు కాపరులుగా శిక్షణలో ఉన్నవారిని పర్యవేక్షించేందుకు ప్రాంతీయ కార్యనిర్వాహకులను (కో–ఆర్డినేటర్‌లను) నియమించే స్వాతంత్ర్యం (తీతు 1:5) : బోధనలు :**

- స్వతంత్ర ప్రతిపత్తిగల స్థానిక సంఘానికి బైబిల్ పరమైన ఉదాహరణ లేదు.
- నూతన సంఘాలు పరిచర్యలో విఫలం కావడానికి ప్రధాన కారణం : వారి కాపరి లేదా నాయకుడు తన కన్నా అనుభవంగల కాపరి నుండి సలహాలను కోరకపోవడం లేదా కోరినా పొందకపోవడం.

**మిస్టర్ సంప్రదాయం ఇలా అంటాడు :** దేవుని వాక్యానుసారం కాని ఎటువంటి ఆచార్యాధిపత్యాన్ని మేం అంగీకరించం. సంఘాలు ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో బిషప్పులే నిర్ణయించడం మేం ఒప్పుకోము. స్థానిక సంఘాల స్వాతంత్ర్యానికి నిర్ణయాధికారానికి మేము కట్టుబడి ఉంటాం” లేదా ఈ ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి నియమించబడ్డ బిషప్పును నేను. నా అధికారం క్రింద ఉండే ప్రాంతంలో మరే నాయకుడు తన అధికారాన్ని చూపించడం నేను సహించను. అలాగే మరే నూతన కార్యక్రమాలను నిర్వహించే సమయం కూడ నాకు లేదు కాబట్టి ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో అలాగే కొనసాగిద్దాం”.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net